

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** ఆర్ధిక ఇబ్బందులు తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్య పాల్పడిన ఘటన స్థానిక రామచంద్రాపురంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు రామచంద్రాపురంలో నిసార అహ్మద్(35) జాస్మిన్ దంపతులు నివాసం ఉంటున్నారు. నిసార్ అహ్మద్ కార్పెంటర్ పనులు చేస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. అప్పులు చేయడంతో ఒత్తిడి తట్టుకోలేక ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి షాదిజ ఫిర్యాదు మేరకు నవాబుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మంత్రికి అడుగడుగునా బ్రహ్మారధం

**తోటపల్లిగూడూరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** మండల పరిధిలోని పాపిరెడ్డిపాలెం, కోవెరపాలెం గ్రామాల్లో సిమెంటు రోడ్డు, డ్రెయిన్లను మంత్రి ప్రారంభించారు. అలాగే కోవెరపాలెంలో జగనన్న ఇళ్లను ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పొలాలకు వెళ్లే రహదారిని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో కేవలం శంకుస్థాపన శిలాఫలకాలు వేసి పనులు విస్మరించేవారని, అందుకు భిన్నంగా తాము గ్రామాల్లో సుధీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామన్నారు. కోవెరపాలెంలో దశాబ్దాల కాలంగా పొలాలకు దారిలేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఆ సమస్యను పరిష్కరించి నూతనంగా రోడ్డు, బ్రిడ్జిని నిర్మించి ప్రారంభించి



రైతులకు అండగా నిలిచామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమవుతున్నాయని, ఇదే తమ విజయానికి నాంది అని, మళ్లీ అత్యధిక మెజార్టీతో సర్వేపల్లి ఎమ్మెల్యేగా విజయం సాధిస్తానని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. అన్ని నియోజకవర్గాల్లో కూడా తమ పార్టీ అభ్యర్థులు విజయకేతనం ఎగరవేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తాము చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పెద్దఎత్తున ప్రజలు లబ్దిపొందారని, అందుకే గ్రామాల్లో తమకు బ్రహ్మరధం పడుతూ ఘన స్వాగతం పలుకుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇదే స్పూర్తితో రానున్న రోజుల్లో మరింత ఎక్కువగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతామని మంత్రి పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా కృషి చేస్తే విజయం మనదే

**కోవూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** గ్రామాల్లో చిన్న చిన్న మనస్పర్థలు ఉన్నాయని, ఎన్నికల తేది సమీపిస్తున్న నేపథ్యంలో నేతలు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి తిరిగి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించేలా కృషి చేయాల్సిన అవసరం ఉందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. కోవూరులోని పీవీఆర్ కళ్యాణ మండపంలో మంగళవారం కోవూరు మండల వైసీపీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేయాలని, ఎన్నికల్లో ప్రజలను ఓటు అడిగే హక్కు కేవలం వైసీపీకే ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో చిన్న చిన్న మనస్పర్థలు ఉంటే అవి పక్కన పెట్టి పార్టీ గెలుపు కొరకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరైనా ఇతర పార్టీల నుంచి మన పార్టీలోకి వచ్చే వారు ఉంటే సంబంధిత గ్రామ వైసీపీ నాయకులతో చర్చించి వారందరినీ పార్టీలోకి చేర్చుకోవాలన్నారు. ఎక్కడైనా మన పార్టీని ఎవరైనా విమర్శిస్తే తిరగి వారికి ప్రతి విమర్శతో సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. జగనన్న సైన్యం అని,



ఈ రెండు నెలల పాటు సమిష్టిగా పార్టీ గెలుపు కొరకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

**సర్వేలన్నీ వైసీపీ వైపే** ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో అనేక సంస్థలు సర్వే చేసినా 99 శాతం సర్వేలు మరలా ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డే అవుతారని, వైసీపీనే అధికారంలోకి వస్తుందని చెప్పారు. అయితే ఈ సర్వేల్లో సీ ఓటర్ సర్వే మాత్రం చంద్రబాబు నాయుడు గెలుస్తారని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని చెప్పారన్నారు. ఈ సీ ఓటర్ సర్వే చంద్రబాబు చెంచా అని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం తన సర్వే చెబుతున్నానని, బీజేపీ , టీడీపీ, జనసేన కలిసి పోటీ చేసినా వైసీపీకి 117 సీట్లు తప్పవన్నారు. అట్లుకాక ముగ్గురు విడిపోయి ఎవరికి వారు పోటీ చేస్తే వైసీపీకి 132 సీట్లు తప్పక వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని శక్తులు ఒకటైనా జగన్‌మోహన్‌రెడ్డిని ఏమీ చేయలేవని, ఆయన సింహంలా.. సింగిల్‌గా వస్తారని కార్యకర్తల హర్షధ్వానాల నడుమ పేర్కొన్నారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులుగా ముఖ్యమంత్రి ఎవరిని నియమిస్తారో ఆ వ్యక్తిని అత్యంత మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు. తాను ఎమ్మెల్యేగా మాజీ మంత్రిగా ఏనాడు కూడా వ్యవహరించలేదని, మనమందరం వైఎస్సార్ కుటుంబ సభ్యులమే అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో మీ ఆశీర్వాదం తనకు కావాలని ఈ సందర్భంగా ఆయన ముకుళిత హస్తాలతో పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు శ్రీలత, తదితరులు పలు సూచనలు చేశారు. రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, పడుగుపాడు సొసైటీ అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి, యువనేత నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, సీనియర్ పార్టీ నాయకుడు వసంతకుమార్‌రెడ్డి, గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

## వైభవంగా కళ్యాణం

**కోవూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** కోవూరులోని పడుగుపాడు పంచాయతీ కాటంరెడ్డి రామచంద్రారెడ్డి నగర్‌లో వెలసి ఉన్న వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో మాగమాస చవితి పర్వదినం సందర్భంగా స్వామివారి కళ్యాణ కార్యక్రమాన్ని కడు కమనీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుత్వికులు విఘ్నేశ్వరుని కళ్యాణ విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ కళ్యాణ వేడుకలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు ఈ కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు ఆలయ నిర్వాహక చైర్మన్ ఎం. రమణయ్య ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు.



# 374 కోట్లతో జిల్లా పరిషత్ అంచనాల బడ్జెట్ ఆమోదం

**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి13, ప్రభాతవార్త** 2024-2025 సంవత్సరాలకు సంబంధించి 374కోట్ల రూపాయలతో జిల్లా పరిషత్ అంచనాల బడ్జెట్ ఆమోదించి నట్టు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ చెప్పారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 2024-2025 సంవత్సరాల బడ్జెట్ సంబంధించి జిల్లా పరిషత్ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా చైర్‌పర్సన్ అరుణమ్మ ప్రవేశపెట్టిన అంచనాల బడ్జెట్‌ను సభ్యులు ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ 2023-24 సంవత్సర సవరణ బడ్జెట్, 2024-25సంవత్సర అంచనాల బడ్జెట్‌ను ఈ సమావేశంలో సభ్యులు ఆమోదించారు. 2022-23కు నికరం 157కోట్ల, 89లక్షల, 5వేల479 రూపాయలు కాగా దానిలో 161కోట్ల 5లక్షల 2వేల 109రూపాయలు ఉన్నాయి. 2023-24సంవత్సర బడ్జెట్ అంచనాలు 366కోట్ల 89లక్షల 65వేల, 440రూ కాగా వ్యయం 326కోట్ల 36లక్షల 91వేల300రూ ఉంది. సవరణ అంచనాలు 348కోట్లు 20లక్షల 48వేల 30రూ కాగా వ్యయం 281కోట్ల 25లక్షల 70వేల 200రూ ఉన్నాయి. 2024-25 అడ్జెట్ అంచనాలు 374కోట్ల 43లక్షల 4వేల 480రూ కాగా వ్యయం 297కోట్ల రూపాయలు 41లక్షల 48వేల



290రూపాయలతో ఆమోదించారు. జిల్లా పరిషత్ సమావేశం ఆమోదించిన బడ్జెట్‌ను జిల్లా ఇన్‌చార్జి మంత్రి, జిల్లా మంత్రులు దృష్టికి తీసుకుని వెళ్లి నిధులు సాధించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లాలో సాగునీటి అవసరాల కోసం సోమశిల హైలెవల్ కెనాల్ నిర్మాణం పూర్తి చేయడానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దృష్టికి తీసుకునివెళ్లి సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే జిల్లాలో వెనుకబడిన ప్రాంతాలైన ఉదయగిరి, ఆత్మకూరు ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల ఉదయగిరి ప్రాంతాల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవల ఉదయగిరి ప్రాంతంలో 1కోటి 20లక్షల రూపాయలతో ఎనిమిది తాగ్రునీటి ఆర్వో ప్లాంట్లను మంజూరు చేశామని చెప్పారు. జిల్లాలో వికలాంగులకు అవసరమైన 3చక్రాల వాహనాలో జిల్లా పరిషత్ నుండి మంజూరు చేస్తామని వారు ఈసందర్భంగా చెప్పారు. జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు పూర్తిచేసిన వాటికి బిల్లులు చెల్లించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ సీఈఓను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ కెన్నమనాయుడు, డిప్యూటీవ్ సీఈవో చిరంజీవి, జడ్పిటిసిలు, ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

**తాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు పెంచండి**

నెల్లూరు జడ్పికోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్ మాట్లాడుతూ ఉదయగిరిలాంటి మెట్ట ప్రాంతానికి సాగునీరు కాకపోయినా, కనీసం త్రాగునీటి అవసరాలకు తాత్కాలికంగా నీటిఎద్దడి నివారణకు బడ్జెట్ కేటాయించిన 12శాతం 62,42,127 కేటాయింపులు సరిపోవని, నిధులు పెంచి తాత్కాలిక చర్యలతోపాటు శాస్వత ప్రాతిపదికన మంచినీటి సరఫరా ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన ప్రాజెక్టు బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని విజ్ఞప్తి చేశారు. మైనారిటీ వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం కనీసం ప్రస్థావన లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

# ఎవరైనా నా వల్ల బాధపడి ఉంటే క్షమించండి

**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** జిల్లాలో నా వల్ల ఈ 15సంవత్సరాలు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఏ నాయకుడైనా ఏ కార్యకర్త అయినా ఎవరైనా నా వల్ల బాధపడి ఉంటే వాళ్లందరికి ప్రతి ఒక్కరిని క్షమించమని కోరుతున్నానని ఆయన అన్నారు. నెల్లూరులో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నన్ను ఇంత స్థాయిలో నిలబెట్టిన నెల్లూరు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పలనాడులో నరసరావుపేటలో ఎంపీ అభ్యర్థిగా నేను మొట్టమొదటి సారి వెళ్తున్నానని ఆయన అన్నారు. నేను ఇక్కడి నుంచి వెళ్లిన ఇక్కడి సిటీ అభ్యర్థి గెలుపు కోసం సాయశక్తుల కృషి చేస్తానని, ఎవరు అభ్యర్థి అయినా జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోతోనే



విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సిటీలో నేను లేకపోవడంతో కొంత మంది పార్టీ మారుతున్నారని అది సహజంగా జరిగే ప్రక్రియ అని దాని వల్ల పార్టీకి వచ్చే నష్టమేమి లేదన్నారు. ఈ జిల్లా నుంచి వెళ్లి నరసరావుపేట అభ్యర్థిగా జనార్ధన్‌రెడ్డి గెలిచారు. ఆ తరువాత మేకపాటి రాజమోహన్‌రెడ్డి గెలిచారు. ఇప్పుడు నేను ఖచ్చితంగా గెలుస్తానని ఆయన అన్నారు. నెల్లూరు ప్రజలు ఎలా నన్ను దీవించారు అలానే నరసరావుపేట ప్రజలు దీవిస్తారని నేను ఆశిస్తున్నానని ఆయన అన్నారు. బీసీలకు అండగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. పార్టీలో ఉన్నప్పుడు కట్టె కాలే అంత వరకు జగన్‌మోహన్‌రెడ్డితోనే అని మాట్లాడిన నాయకులు పార్టీ మారంగానే మాట్లాడే మాటలు అర్ధరహితమని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఏం చేశారు అనేది ప్రజలకు తెలుసు అని, ఎవరు ఎన్ని మాట్లాడినా ప్రజల గుండెల్లో జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పుడు నిలిచి ఉంటాడని ఆయన అన్నారు.

## జొన్నవాడ కామాక్షితాయి సేవలో మంత్రి కాకాణి దంపతులు



**బుచ్చి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయిని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్బంగా ఆలయ చైర్మన్ మావూలూరు శ్రీనివాసులురెడ్డి ,దేవస్థాన కార్యనిర్వహణాధికారి విరుపాక్షుల గిరికృష్ణా, పాలక మండలి సభ్యులు వారికి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్బంగా శ్రీలక్ష్మీగణపతిస్వామి, శ్రీమల్లికార్జునస్వామి, శ్రీవల్లి, దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారికి, కామాక్షితాయికి ప్రత్యేక పూజలు జరిపించారు. అతిధులను శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. ఆలయ అర్చకులు వేదాశర్వచనం అందజేశారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు ఇన్నమూరి నరసింహారావు, పిల్లిళ్ల మురళీ, రెడ్డిపాళెం సర్పంచ్ రమణారెడ్డి తదితరులున్నారు.

## పోలేరమ్మ అనుగ్రహంతో త్వరలో రామరాజ్యం



**పొదలకూరు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** ప్రతి గ్రామదేవత అయిన పోలేరమ్మ చల్లని దేవెనలు ,కరుణ , అనుగ్రహంతో రాష్ట్రంలో త్వరలో రామరాజ్యం రానున్నదని తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కున్నారు. మంగళవారం పట్టణంలోని శక్తి స్వరూఫిణి శ్రీపోలేరమ్మకు ,పొదలకూరు శివార్లులలోని చిట్టేపల్లి గ్రామస్తులు నిర్వహించిన పోలేరమ్మ గ్రామ దేవత పొంగళ్లలలో రాజగోపాల్‌రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అర్చకుల చేత ఆశీర్వాదాలు పొంది తీర్ధ ప్రసాదాలు స్వీకరించిన ఆయన మీడియాతో మాట్లాడుతు ప్రతి ఏటా పోలేరమ్మను దర్శించుకొని మొక్కులు తీర్చుకునే భక్తుల సంఖ్య పెరుగుతుందని అన్నారు. ఇందుకు ఆమె కోరిన కోర్కెలు తప్పక నెరవేరుస్తుందని ప్రగాఢ నమ్మకం గ్రామాలలో నాటి నుండి నేటి వరకు చెక్కు చెదరలేదని అన్నారు. పొదలకూరులో ఉండే పోలేరమ్మ దేవస్ధానం అలాగే పక్కనే ఉండే గంగమ్మ దేవాలయాన్ని టిడిపి హయాంలో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. అమ్మవారి దీవెనలు, చల్లని చూపు రాష్ట్ర ప్రజలకు ఉండాలని పాడిపంటలు సుభిక్షంగా ఉండే రామరాజ్యం రావాలని అమ్మవారిని కోరుకున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీనాయకులు తలచిరు మస్తాన్‌బాబు, బొద్దులూరు మల్లికార్జుననాయుడు, బక్కయ్యనాయుడు, కోడూరు పెంచల బాస్కర్‌రెడ్డి, అక్కం సుధాకర్‌రెడ్డి, హనుమాన్‌రెడ్డి, కొల్లారపు కృష్ణా, కలిచేటి ప్రభాకర్‌రెడ్డి, వెన్నపూస రాజశేఖర్‌రెడ్డి, సాదం గిరి, చిరంజీవినాయుడు, గోర్ల సుధాకర్‌నాయుడు, కామినేని మల్లికార్జుననాయుడు, బెల్లం కొండ మస్తానయ్య, దేవినేని శరత్, బోగోలు బాస్కర్‌రెడ్డి, గంటా మల్లికార్జునయాదవ్, కొంగి రమణయ్య, మస్తానమ్మ, కమ్మ కుల సంక్షేమ నాయకుడు రామజోగి నాయుడు, తదితరులు పాల్గోన్నారు.

## తాగునీటి ప్లాంట్‌ను సందర్శించిన మున్సిపల్ కమీషనర్

**ఆత్మకూరు, ఫిబ్రవరి13, ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణ ప్రజలకు శుద్ధి చేసిన తాగునీటిని అందిస్తున్న వాటర్‌ప్లాంట్‌ను మంగళవారం నూతన మున్సిపల్ కమీషనర్ షేక్ ఫజులుల్లా , వైస్‌చైర్మెన్ సర్ధార్ , కార్యాలయ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రనసాద్ , ఆర్ఐ ఖాసిం, ఇతర సిబ్బందితో కలసి పరిశీలించారు. విధుల్లో చేరిన రోజు తాగునీటి ప్లాంట్‌ను పరిశీలించే



సమయంలో ఈ ప్రాంతమంతా అపరిశుభ్రంగా ఉండడంతో వెంటనే యుద్ధ ప్రాతిపధికన శుభ్రం చేయమని సిబ్బందిని ఆదేశించారు. కార్యాలయ పనితీరు, వాటర్‌పాల ంట్ నిర్వహణ , పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండడంతో వాటర్ ప్లాంట్ సిబ్బందిని కమీషనర్ అభినందించారు. క్రమం తప్పకుండా నీటి పంపిణీ వ్యవస్థ సక్రమంగా ఉండేలా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు.

## బీసీలను రాజకీయంగా గుర్తించే పార్టీకే మద్దతు

**నెల్లూరు టౌన్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బీసీలకు సముచిత రాజకీయ ప్రాధాన్యతతో గుర్తించే పార్టీకే సంపూర్ణ మద్దతు ఉంటుందని పలువురు బీసీ సంఘాల నాయకులు స్పష్టం చేశారు. మంగళవారం నెల్లూరు నగరం



రామ్మూర్తి నగర్‌లోని రామచంద్రయ్య కళ్యాణ మండపంలో జరిగిన బీసీల సామాజిక రౌండ్ టేబుల్ సమావేశం కమిటీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒట్టూరు సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగింది. ఈ మేరకు బీసీల సామాజిక రౌండ్ టేబుల్ జిల్లా కమిటీ సమావేశంలో తీర్మాణం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు రాజకీయ పరంగాను అన్ని విధాల న్యాయం జరుగుతుందని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు పేర్కొన్నారు. వైసీపీ కంటే ఒక సీటు అదనంగానే టీడీపీలో ప్రకటిస్తామని టీడీపీ నేతలు పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలోనే బీసీలకు సముచిత న్యాయం దక్కిందని గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో బీసీలకు ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ స్థానాలు ఎన్ని కేటాయించారో వివరించారు. బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒట్టూరు సంపత్‌రాజు యాదవ్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ స్థానాలను పదవులను కూడా కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ రౌండ్‌టేబుల్ బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు బొమ్మి నాగ కిషోర్, సీపీఐ సీనియర్ నేత రామరాజు, బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా అధ్యక్షులు నాగేంద్ర, బీజేవైఎం నేత మొగరాల సురేష్, మాజీ జడ్పీచైర్మన్ చెంచల్ బాబు యాదవ్, బొమ్మి సురేంద్ర, పీఎల్ రావు, బీసీవైపీ పార్టీ ప్రతినిధి ఎస్ఎస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నుంచి కనకట్ల రఘురాం ముదిరాజ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఒత్తూరు సుధాకర్, బీసీ నేత కేవీ శేషయ్య, బీసీ నేతలు దేవరాల సుబ్రహ్మణ్యం, జనార్ధన్, కిషోర్, బీఎస్పీ నుంచి జానకిరామ్ యాదవ్, సమాజ్ వాది పార్టీ నుంచి దినేష్, పద్మశాలి సంఘం నుంచి సురేష్, బాలాజీ, వడ్డెర సంఘం నుంచి బెల్లంకొండ చిన్నయ్య, బెల్లంకొండ వడ్డెర సంఘం నుంచి బెల్లంకొండ చిన్నయ్య, బెల్లంకొండ శ్రీనివాసులు, బెస్త సంఘం నుంచి విజయమ్మ, పోలిశెట్టి బొందిలి సంఘం నుంచి తరుణ్, నాయిబ్రాహ్మణ సంఘం నుంచి కిన్నెర మాలకొండయ్య, శ్రీకుమార్, మొదలియార్ నుంచి రామచంద్రయ్య, బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి మాల్యాద్రి, గౌడ సంఘం నుంచి జానా రామచంద్రయ్య, చేనేత సంఘాల నుంచి కేవీ శేషయ్య, వెంకట రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

**ముత్తుకూరు, ఫిబ్రవరి13, ప్రభాతవార్త** ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆదాని కృష్ణపట్నం పోర్టు సిఓఓ రాజన్‌బాబు అన్నారు. మంగళవారం ఆదాని కృష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో గోపాలపురంలోని సివిఆర్ కాంప్లెక్స్ హాస్పిటల్‌లో నారాయ హాస్పిటల్ వైద్యుల సహకారంతో మెగా వైద్యశిభిరాన్ని పోర్టు ప్రారంభించారు.



ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు కార్మికుల ఆరోగ్యమే లక్ష్యంగా పోర్టుపని చేస్తుందని అందులో భాగంగానే ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించి వైద్య సేవలను అదించడం జరుగుతుందన్నారు. అనారోగ్య సమస్యలను ముందుగా గుర్తించి చికిత్స తీసుకోవడం మంచిదన్నారు. శిబిరంలో సుమారు 265మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అడ్మిన్ హెడ్ గణేష్‌శర్మ, ఈహెచ్ఎస్ హెడ్ వేణుగోపాల్‌రెడ్డి, రమేష్‌బాబు ,రాజేష్‌రంజన్, మనోహర్‌బాబు, వివిధ విభాగాల హెచ్‌ఓడిలు పాల్గొన్నారు.

## మాకు న్యాయం చేయండి అంటు వృద్దురాలి ఆవేదన



**బుచ్చి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెం మండలం పెనుబల్లి గ్రామానికి చెందిన కాకు బుజ్జమ్మ అనే వృద్దురాలు తనకు న్యాయం చేయాలని ఆమె స్దానిక విలేకర్ల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమార్తెకు ఇచ్చిన ఎకరా 70 సెంట్లు భూమి ఇచ్చినట్లు తెలిపారు.అయితే తన సోదరుడు అక్రమంగా నార్లు పోశారని ఆమె తెలిపారు. అయితే అధికారులు విచారించి పొలం తనకు చెందుతుందని నిర్ధారించడం జరిందని ఆమె తెలిపారు. తన పొలంలో అన్యాయంగా వరి కోత మిషన్లు పెట్టి వరి కోత కోయాలని చూశాడని అధికారులు తమకు న్యాయం చేయాలని ఆమె అధికారులకు విన్నవించుకున్నారు.

## కావ్య కృష్ణారెడ్డిని సత్కరించిన 23వ వార్డు ప్రజలు



**కావలి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డిని కావలి మున్సిపాల్టీ పరిధిలోని 23వ వార్డు ప్రజలు సత్కరించారు. 23వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ వర్ధినేని వెంకటేశ్వర్లనాయుడు ఆధ్వర్యంలో కావ్య కృష్ణారెడ్డిని కలిసి అభినందనలు తెలిపారు. బుడబుక్కల కులం బిసి జాబితాలో వుందని ఎస్టీ జాబితాలో చేర్పించేలా చూడాలని ఈ బుడబుక్కల వాసులు కావ్యను కోరారు. ఈ సమస్య టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తానని కావ్య హామీ ఇచ్చారు. రానున్న ఎన్నికలలో చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే తనను మంచి మెజార్టీతో గెలిపించాలని కావ్య విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు,అంబటి కిషోర్, ముంగమూరు వెంకట రామిరెడ్డి, అంబటి శ్రీనివాసులు, బోర్ల రాకేష్ తదితరులుపాల్గొన్నారు. అనంతరం కొంతమందికి టిడిపి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఇంటింటికి వెళ్లి పట్టాలు పంపిణీ చేసిన ఖలీల్ అహ్మద్



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన నగర వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ ఖలీల్ అహ్మద్. నెల్లూరు నగరంలోని 11వ డివిజన్ కొండారెడ్డి దిబ్బ ప్రాంతానికి సంబంధించి 60 మంది లబ్దిదారులకు నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎండీ ఖలీల్ అహ్మద్ ఇంటింటికి వెళ్లి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటుందని, రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గోతం అరుణ, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. ఆయన ఆశయాలను కోటంరెడ్డి బ్రదర్స్ ఎప్పుడు కొనసాగిస్తామని ఆయన అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో సజ్జాపురంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తామని ప్రతి ఒక్కరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, టీడీపీ మీడియా కోఆర్డినేటర్ జలదంకి సుధాకర్, పముజుల ప్రదీప్, పాశం వెంకటరమణయ్య, కృష్ణయ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కాకాణిని కలిసిన ఎంఎస్‌ఎంఈ డైరక్టర్ పాశం శ్రీనివాసులు



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** పొదలకూరు రోడ్డులోని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎంఎస్‌ఎంఈ డైరక్టర్‌గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన పాశం శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి కొండారెడ్డి రంగారెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, నెల్లూరు జిల్లా కార్యవర్గ సభ్యులు సూరి తదితరులు పాల్గొన్నారు.

## కావలి రాజకీయాలపై పసుపులేటి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి




**కావలి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** కావలి పట్టణ ఉదయగిరి రోడ్డులోని మున్సిపల్ మినీ స్టేడియంలో బుధవారం నిర్వహిస్తున్న కావలి రాజకీయాలపై పసుపులేటి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ తెలిపారు. కావలి పసుపులేటి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత నెల రోజుల నుండి కావలి రాజకీయాలను క్షుణ్ణంగా పరిశీలించానన్నారు. రాజకీయ సమీకరణలు రకరకాలుగా మారుతున్నాయన్నారు. దీంతో కావలి రాజకీయాలపై భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సభలో తన రాజకీయ విధివిధానాలు ప్రకటించడం జరుగుతుందన్నారు. ఏ పార్టీ నుండి పోటీ చేసేది, ఇండిపెండెంట్‌గా పోటీ చేయాలా అన్న విషయాలు కూడా ఈ సభ ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభకు కావలి నియోజకవర్గ ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. అనంతరం సాయంత్రం బహిరంగ సభ ప్రాంగణాన్ని పరిశీలించారు. ఏర్పాట్లపై సలహాలు,సూచనలు అందజేశారు. పసుపులేటి టీం సభ్యులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు



**దుత్తలూరు,ఫిబ్రవరి13,ప్రభాతవార్త** దుత్తలూరు మండలంలోని స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఉదయగిరి సిఐ వేల్పుల గిరిబాబు వాహనదారు లకు, వ్యాపారస్తులకు ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించారు.రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎటువంటి ఘర్షణలకు పాల్పడవద్దని ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించ డానికి సహకరించాలని కోరారు.ఈ సందర్భంగావాహనదారులకు మద్యం సేవించి వాహనాలు నడిపినచో చట్టపరమైన చర్యలు చాలా కఠినంగా ఉంటాయని,కాబట్టి మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు.అలాగే వ్యాపారస్తులకు బస్టాండ్ సెంటర్లో ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తే మీ మీద కూడా చర్యలు తీసుకోక తప్పదని,బస్టాండ్ సెంటర్‌ను పరిశుభ్రంగా ఉంచాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఉమాశంకర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉదయగిరి బస్టాండ్‌లో అక్రమ మద్యం స్వాధీనం



**ఉయదగిరి,ఫిబ్రవరి13,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరి బస్టాండ్ సెంటర్లో తుపాకుల లక్ష్మీదేవి,వైఫ్ ఆఫ్ సుబ్బారావు కృష్ణం పల్లి బిసి కాలనీకి చెందిన ఆమె నుండి అక్రమ మద్యాన్ని స్వాదీనం చేసుకున్నట్లు ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు అందిన పక్కా సమాచారంతో సిబ్బందితో కలిసి ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.గిరిబాబు ఆదేశాల మేరకు ఉద యగిరి బస్టాండ్ సెంటర్లో ఆమెను తనిఖీ చేయగా ఆమెవద్ద నుండి రెండు ఫుల్ బాటిళ్ళు,నాలుగు క్వాటర్ బాటిళ్ళు లభ్యమైయ్యాయని తెలిపారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.మండల పరిధిలో ఎవరైనా అక్రమమద్యాన్ని అమ్మడానికి ప్రయత్నిస్తే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

## బిఎల్‌ఓలకు అవగాహన సదస్సు



**ఉలవపాడు,ఫిబ్రవరి13,ప్రభాతవార్త** బిఎల్‌ఓలకు ఉలవపాడు తహశీల్దార్ కార్యాయలంలో తహశీల్దార్ ఎ.రవిబాబు ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. బిఎల్‌ఓలకు, సూపర్వైజర్స్‌కు ఎన్నికల క్లెయిమ్స్ ఎఫ్‌సిపై తహశీల్దార్ సదరు మీటింగ్‌లో అందరూ బిఎల్‌ఓలు కూడా ఓటరు జాబితాను పరిశీలించి మరణించినవారు,డబుల్‌ఓట్లు ఉన్నవారు,శాశ్వతంగా గ్రామాల్లో లేనివారు ఉంటే ఫామ్7,ఓటు లేనివారు ఎంటే గుర్తించి ఫామ్6,రైజ్ చేయాలని తెలిపారు.అదేవిధంగా సంబంధితులు పెండింగ్ క్లైమ్స్‌ను సకాలంలో విచారణ చేసి నిర్ణీత సమయంలో పూర్తి చేసి సూపర్వైజర్లకు అందజేయాలని తహశీల్దార్ తెలియజేశారు.

## వైభవంగా శ్రీసత్యనారాయణస్వామి వారి వ్రతం



**సంగం ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని నిమ్మతోపు సెంటర్ ఎస్‌సి కాలనీలో మాఘమాసం సందర్భంగా శ్రీరమాదేవి శ్రీసత్యనారాయణస్వామి వారి వ్రతం కన్నుల పండుగగా నిర్వహించారు. మహిళలు అత్యంత భక్తి శ్రద్దలతో వ్రతాన్ని ఆచరించారు. అర్చకులు శ్రీవీరవెంకట సత్యనారాయణస్వామి వారి వ్రతం యొక్క విశిష్టత,స్వామి వారి వ్రతం చేసుకుంటే ఫలితాలు వివరించారు. వ్రతం అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు.

## విద్యావ్యవస్థలో సమూల మార్పులు చేసిన ఘనత ముఖ్యమంత్రిదే



**నెల్లూరు,ఫిబ్రవరి13 ప్రభాతవార్త-విద్య** విద్యావ్యవస్థలో సమూల మార్పులను తీసుకువచ్చి కార్పోరేట్ విద్యా సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక దర్గామిట్ట జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో నిర్వహించిన ఇన్‌స్పైర్‌మనాక్ 2022-23 ప్రారంబో త్సవంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభిం చారు.ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతు విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి విదార్ధులను అన్నీ పోటీపరీక్షల్లో పరుగులు పెట్టేలాచేశామన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వ పాటశాలలకు ప్రస్తుతం రూపు దిద్దుకుంటున్న పాఠశాలలకు తేడాను అందరూ గమనించారన్నారు. ఎవ్వరూ ఊహించని రీతిలో ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ క్లాస్‌రూంలు,ఫర్నీచర్, శుభ్రమైన టాయిలెట్స్, నోట్‌బుక్స్, పుస్తకాల పంపిణీ, మధ్యాహ్నబోజనం, షూలు, ఇలా విద్యార్ధులకు కావాల్సిన అన్నీ అందించటం జరిగిందన్నారు. కార్పోరేట్ పాటశాలల్లో ఉంటే ఐబి విద్యను సామాన్యుల చెంతకు చేర్చటం వైకాపా ప్రభుత్వం సాధించిన ఘనవిజయమని కొనియాడారు. ప్రపంచ స్థాయి పోటీల్లో తమ విద్యార్ధులు ముందు వరుసలో ఉండాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు. ఇటువంటి కార్యక్రమాల నిర్వహణద్వారా విద్యార్ధుల్లో దాగిఉన్న ప్రతిబ భరిర్గతమౌతుందని, విద్యార్ధుల్లో ఉన్న సృజనాత్మకతను ప్రోత్సహించాల్సిన భాధ్యత అద్యాపకులతోపాటూ వారి వారి తల్లిదండ్రులపై కూడా ఉందన్నారు.అనంతరం జెడ్పీచైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, మేయర్ స్రవంతిలు మాట్లాడుతు విద్యార్ధుల్లో శాస్త్రసాంకేతికతపై మక్కువ పెంచేందుకు విద్యార్ధులు బహుమతులు అందించటం శుభపరిణామన్నారు. విద్యార్ధుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్ర మాలు మరిన్ని నిర్వహించాలన్నారు. విద్యార్ధులు అందరూ ప్రభుత్వం అందిస్తున్న అన్ని వసతులను సద్విని యోగం చేసుకుని నూతన ఆవిష్కరణలను దేశానికి పరిచయం చేయ్యాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు మాట్లాడుతు జిల్లాస్దాయిలో 154 ప్రాజెక్టులను ఈ ప్రదర్శనలో ఏర్పాటుచేటయం జరిగిందన్నా రు.జిల్లాస్ధాయిలో ఎంపికైన 16 ప్రాజెక్టులను రాష్ట్రస్దాయి పోటీలకుఎంపిక చేయటం జరుగుతుందన్నారు. అక్కడ విజేతలైన వారికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలనుండి మంచి ప్రోత్సాహకాలు అందించటం జరుగు తుందన్నారు. అనంతరం విద్యార్ధులుప్రదర్శించిని నమూనాలను పరిశీలించి వాటి వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు.అబ్జర్వర్ రహీద్, సమగ్రశిక్ష ఏపిసి ఉషారాణి, డిప్యూటీ డీఈఓలు లక్ష్మీ ప్రసన్న, రఘురాం, శ్రీనివాసులు, హెచ్‌ఎం .కృష్ణారెడ్డి, సీనియర్ అధ్యాపకులు ఫణి, జిల్లా సైన్స్ అదికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## లింగనిర్ధారణ చేస్తే కఠిన చర్యలు



**నెల్లూరు ఫిబ్రవరి 13, ప్రభాతవార్త- వైద్యం** లింగనిర్ధారణ చట్టరీత్యానేరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య హెచ్చరించాడు. మంగళవారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్‌ఓ కార్యాలయంలోని డీఎంహెచ్‌ఓ ఛాంబర్లో జిల్లాలో పిసీ, పిఎన్‌డిటీ యాక్ట్ అమలుపై జిల్లాస్థాయి సలహా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పెంచలయ్య మాట్లాడుతూ జిల్లాలో ఉన్న స్కానింగు కేంద్రాల్లో లింగనిర్ధారణ చేయరాదని, అలా పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నాడు. ప్రజల్లో స్త్రీ, పురుషులు సమామనేనని, ఆడపిల్లలులేని సమాజాం అనాధ అవుతుందనే విషయాన్ని గ్రామాల్లో అవగాహన కల్పించాలని వాలంటీర్లు, ఏఎన్‌ఎం, ఆశాలు తెలియచేయాలని ఆయన ఆదేశించాడు. మార్చి 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా అన్నిశాఖలవారు తమవంతు సహకారాన్ని అందించి, లింగనిష్పత్తి సమతుల్యత, లింగవివక్షతకు తావులేకుండా సమాజం కొరకు కలిసిరావాలని ఆయన పిలుపునిచ్చాడు. బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలన్నాడు. అందుకు బాలికవిద్య దోహదపడుతుందన్నాడు. స్కానింగు కేంద్రాల తనిఖీలు ముమ్మరం చేయాలని, అనుమానిత, ఇంకను రిజిస్టరు కాని స్కానింగు కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నాడు. ఈ సమావేశంలో డాక్టర్ ఇందిరా, డాక్టర్ కిరణ్, డాక్టర్ సర్దార్‌సుల్తానా, హెచ్‌ఓడి పిడియాట్రిక్ విభాగం రవీంద్ర, ఏపిఆర్ఓ ఏ రూప, కె కుసుమ కుమారి, కవితారెడ్డి,. మనోజ్, సహన, బి శ్రీనివాసరావు, బి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నకు లబ్ధిదారులే స్టార్ క్యాంపెయినర్లు



**మర్రిపాడు,ఫిబ్రవరి13,ప్రభాతవార్త :** సంక్షేమం , అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి రాష్ట్రంలో ప్రజ లందరి కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్‌జగ న్మోహన్‌రెడ్డిని మళ్ళీ గెలిపించుకునేందుకు అభి. వృద్ధిపనులు, సంక్షేమ పథకాలు అందుకున్న ప్రతి ఒక్క లబ్ధిదారుడు స్టార్ కాంపెయినర్లుగా మారి జగనన్నను మళ్ళీ గెలిపిం చుకోవాలని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్ర మ్‌రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేకపాటి విక్ర మ్‌రెడ్డి నిర్వహిస్తున్న విజయీభవయాత్ర మంగళ వారం మండల కేంద్రమైన మర్రిపాడులో నిర్వ హించారు. విజయీభవ యాత్రలో భాగంగా మర్రిపాడు వచ్చిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి మర్రిపాడు మండల ప్రజలు , ప్రజా ప్రతినిధులు, నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా భారీ స్థాయిలో బైక్‌లు ర్యాలీ గా మర్రిపాడు మండల కేంద్రానికి ఎమ్మెల్యేను తీసుకువచ్చిన నాయకులు అక్కడ దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలుకరిస్తూ సాగిన ఎమ్మెల్యే మేకపాటి విజయీభవ యాత్ర మహిళలతో ముఖాముఖి మాట్లాడారు. మర్రిపాడులో నూతనంగా నిర్మించిన బస్‌షెల్టర్ నిర్మాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి 35లక్షల రూఆపయలతో నిర్మించిన సచివాలయ భవనం, 20.80లక్షల రూపాయలతో నిర్మాణం పూర్తిచేసుకున్న రైతు భరోసాకేంద్రం , 17.67కోట్లతో నిర్మాణం పూర్తిచేసుకున్న విలేజ్‌హెల్త్ క్లినిక్‌తో నిర్మించిన మిల్కింగ్ చిల్లింగ్‌సెంటర్ నిర్మాణాలు పూర్తికావడంతో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనతో జనం గుండెల్లో జగనన్న గూడు కట్టుకున్నారని, ఆయన్ను ఎదుర్కొనేందుకు రాష్ట్రంలోనే అన్ని పార్టీలు జతకట్టాయని, కుట్రలు, కుతంత్రాలు, ప్రజలను మోసం చేసేందుకు సిద్ధమయ్యారని అలాంటి వారి మాటలను నమ్మవద్దన్నారు. జగనన్న బలం, ధైర్యం, నమ్మకం ప్రజలేనని దేవుడి దీవెనలు, ప్రజల ఆశీస్సులు ఉన్నంతవరకు జగనన్న దరిదాపుల్లో కి ఆపార్టీలు రాలేవన్నారు. ప్రజల సంక్షేమం కోసం జగనన్న 124 సార్లు బటన్ నొక్కారని, జగనన్న కోసం వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కాలని ప్రజలను కోరారు. మర్రిపాడు పంచాయతీకి ఇప్పటివరకు గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా 40లక్షల ఉ అందజేశారన్నారు. ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా 1.28కోట్లు అందజేశారని, ఎంపి నిధుల తో 5లక్షల అభివృద్ధి పనులు నిర్వహించామన్నారు. జగనన్న లే అవుట్ల ద్వారా 49మంది సొంత స్థలం కలిగిన వారికి 8మబంది లబ్ధి చేకూరినట్లు తెలిపారు. విద్యాభివృద్ధికి ఓసం జగనన్న 25మందికి టాబ్‌లు అందజేశారన్నారు. ఈసందర్భంగా ఇప్పటవరకు మర్రిపాడులో అందజేసిన సంక్షేమ పథకాల డిస్‌ప్లేఫ్లెక్స్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి భవిష్యత్తులో మర్రిపాడు ప్రజలు కోరిన అభివృద్ధి పనుల గురించి ఫ్లెక్స్‌ను ఏర్పాటు చేసి రానున్న ప్రభుత్వంలో వీటిని తప్పక పూర్తిచేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా మంజూరైన 70లక్షల అభివృద్ధి పనులకు శంఖుస్థాపన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మర్రిపాడు ఎంపిపి జి.లక్ష్మీదేవి, వైసిపి మండల కన్వీనర్ బి.సుబ్బారెడ్డి, భీమవరం పిఎసిఎస్ చైర్మెన్ ఎం.మాధవరెడ్డి, మాజీ వైసిపి మండల కన్వీనర్ జి.శ్రీనివాసులునాయుడు, జెసిఎస్ కన్వీనర్ ఎం.మోహన్‌రెడ్డి, బూదవాడ పిఎసిఎస్ చైర్మెన్ ఎం.సుబ్బారెడ్డి, మండల వైసిపి నాయకులు చంద్రా నారాయణస్వామి, మల్లిఖార్జునరెడ్డి, ఎం.లక్ష్మారెడ్డి, కొండారెడ్డి, జి.నాగేశ్వరయ్య, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం అమ్ముతున్న ముద్దాయిలు అరెస్టు



**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి13, ప్రభాతవార్త** అక్రమంగా మద్యం అమ్ముతున్న ముద్దాయిలను దర్గామిట్ట పోలీ సులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను పోలీసులు వెల్లడిం చారు. ముద్దాయిలు నెల్లూరుకు చెందిన కపిలేటి కృష్ణకుమార్, నూక ధర్మారావు, పొదమేకల వెంకటరమణ, భూపాలం రమేష్, గుమ్మడి ప్రియనందిని, కుంచల శ్రీనివాసులు, మొగలూరి వంశీకృష్ణలను అరెస్టు చేశా మన్నారు. ముద్దాయిలను నెల్లూరులోని బారషహీద్ దర్గా ఎదురు పొదలకూరు రోడ్డుపైన అరెస్టు చేసినట్లు చెప్పారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అక్రమంగా మద్యం అమ్ముతున్న వారిని కట్టడి చేయా ల్సిందిగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ సీహెచ్ సౌజన్య సూచనల మేరకు నెల్లూరు నగర సబ్ డివిజనల్ పోలీసు అధికారి డి.శ్రీనివాస్‌రెడ్డి పర్యవేక్షణలో రాబడిన సమాచారం మేరకు దర్గామిట్ట ఇన్‌స్పెక్టర్ ఎండి ఖాజా అల్తాఫ్ హుస్సేన్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం 5గంటల సమయంలో దర్గామిట్ట పీఎస్ ఎస్సై రమేష్, వారి సిబ్బందితో కలిసి నెల్లూరు పొదల కూరు రోడ్డులోని బారషహీద్ దర్గా ఎదుట రోడ్డు మార్జిన్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఏడుగురు ముద్దాయిలు మద్యం దుకాణాల్లో వివిధ గుర్తుతెలియని వ్యక్తుల ద్వారా మద్యం బాటిళ్లను ఎంఆర్‌పీ ధరకు కొనుగోలు చేపించి అధిక ధరలకు అమ్ముటకు ఒక ఆటోలో, ఒక స్కూటిలో అక్రమంగా మద్యం తరలిస్తుండగా వారి వద్ద నుండి 337 మద్యం బాటిళ్ళను, ఒక ఆటో, ఒక స్కూటీని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ముద్దాయిలను కోర్టులో ప్రవేశపెట్టి కేసును పూర్తిగా దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు.

## ఏపీజేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం



**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి13,ప్రభాతవార్త** ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు ఐక్య కార్యచరణసమితి (ఏపీజేఏసి) నెల్లూరు జిల్లా కార్యవర్గ సమావేశం శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా జేఏసీ చైర్మన్ మన్నే పల్లి పెంచలరావు అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.నిన్న సాయంత్రం ఉద్యోగుల సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం జరిపిన చర్యలు సానుకూలంగా లేనందున ముందుగా రాష్ట్ర జేఏసి అనుకున్న ప్రకారం నెల్లూరులోని అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి ఉద్యమ కార్యాచరణ ప్రకారం రేపటి నుండి ఉద్యంమలోకి వెళ్తున్నట్లు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన ఆర్థిక పంపైన సమస్యలు 3సంవత్సరాలుగా ఆగిపోయి సరెండర్‌లీవ్ వెంటనే ప్రకటించాలని,కాంట్రాక్టు ఉద్యోగులను ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం క్రమబద్ధీకరణ ప్రక్రియను వెంటనే పూర్తిచేసి ఆలస్యం చేయకుండా వెంటనే రెగ్యులరైజ్ చేయాలని,మేము దాచుకున్న జిపిఎఫ్,ఎపీజిఎల్ఐ డబ్బులు వెంటనే విడుదల చేయాలని,డిమాండ్ చేస్తున్నామని రాష్ట్ర జేఏసీ పిలుపు ప్రకారం 14/2/24 ఉద్యోగ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరగుట,తాలూకా స్థాయిలో తహశీల్దార్లకు,డివిజన్ స్థాయిలో సబ్‌కలెక్టర్‌కు,జిల్లా కలెక్టర్‌కు మెమోరాండం సమర్పించుట,15/2/24,16/2/24రెండు రోజులు నల్లబ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో పాఠశాల యందు తాలూకా,జిల్లాస్థాయి కార్యాలయాల్లో ,17/2/24తాలూకా జిల్లా ప్రధాన కార్యదర్శి స్థానాల్లో ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ర్యాలీతో కూడాన ధర్నా కార్యక్రమాలు,20/2/24జిల్లా కలెక్టర్ కార్యాలల్లో ధర్నా కార్యక్రమాలు,జరుగునని తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని ఉపాధ్యాయ సంఘ నాయకులు,ఉద్యోగ సంఘ నాయకులు,నెల్లూరు జిల్లాలోని అన్ని తాలుకాల అధ్యక్ష కార్యదర్శులు పెద్దసంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## గీతాంజలికి ఏపీఎస్ఎస్‌డీసీ అవార్డు



**కోవూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నుంచి స్కిల్లింగ్ అవార్డు కైవసం చేసుకోవడం జరిగిందని కళాశాల కార్యదర్శి ఎన్. సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం కళాశాలలో ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో విరివిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో ఇంజనీరింగ్ విభాగంలో వస్తున్న అధునాతన టెక్నాలజీపై వర్క్‌షాప్‌లు, సదస్సులను నిర్వహించడం జరిగిందని, ఇందుకు ఏపీఎస్ఎస్‌సీహెచ్ చైర్మన్ హేమ చంద్రారెడ్డి చేతులమీదుగా ఈ అవార్డును తీసుకోవడం జరిగిందని, దీంతో తమ కళాశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశాయన్నారు. రాష్ట్రంలోని 247 ఇంజనీరింగ్ కళాశాలలకు గానూ ద్వితీయ స్థానంలో తమ కళాశాల నిలిచిందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు హర్షం వ్యక్తం చేశారు. ఇది తమ కళాశాల ఉమ్మడి విజయం అని ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్‌కుమార్, ఐఐసీసీ విబాగాధిపతి డాక్టర్ చక్రపాణిలు పేర్కొన్నారు.

## దేవస్థాన కమిటీ సమావేశం



**అల్లూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** అల్లూరులోని చెన్నకేశవస్వామి వగైరా దేవస్థానాల కమిటీ సమావేశాన్ని మంగళవారం దేవస్థాన కమిటీ చైర్మన్ మేడా రామకృష్ణారెడ్డి,ఇవో చిట్టిబాబుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సిద్దేశ్వరస్వామి ఆలయంలో వచ్చే శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను, అలాగే సిబ్బంది జీతాల పెంపునకు, దాతల సహకారంతో స్వామి వారి ఊరేగింపుకు ఉపయోగించే రథానికి మరమ్మతులు చేసేందుకు నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. ఈ సమావేశంలో దేవస్థాన కమిటీ సభ్యులు మేడా పద్మ, సిద్దా ప్రసాద్, కాసల గోపాలయ్య, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## వాలంటీర్లతో ఎమ్మెల్యే సతీమణి ఆత్మీయ సమావేశాలు



**బిట్రగుంట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** బోగోలు మండలం నాగులవరం, జక్కేపల్లిగూడూరు గ్రామ సచివాలయాల పరిధిలో వాలంటీర్లు, వైసిపి నేతలతో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి వరుస సమావేశాలు నిర్వహించారు. ఇటీవల మండలంలో కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో వార్డు వాలంటీర్లు విశేష సేవలందించినందుకు వారిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో వుంచుకుని వాలంటీర్ల పరిధిలో వారికి కేటాయించిన గృహాలకు సంబంధించి సంక్షేమ పథకాలు అందుతున్న తీరు,ప్రభుత్వ పనితీరు, నాయకుల పనితీరుపై అసంతృప్తితో వున్నారా అని ఆరాతీశారు.మూడోసారి వైసిపి తరపున రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తరుణంలో వార్డు వాలంటీర్లు, గృహసారధులు, నాయకులు సమన్వయంతో విజయం చేకూర్చాలని ఆమె ఆకాంక్షించారు. వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి ఆప్యాయంగా అందరిని పలకరించి వారి అవసరాలు ఏదైనా వుంటే ఎన్నికల కోడ్‌లోగా తీర్చాలని ఆమె చెప్పారు.ఈ సమావేశంలో మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘుయాదవ్‌తో పాటు ఆయా గ్రామాలలో పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



**కావలి రూరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** జమాయితే ఇస్లామి హింద్ కావలి శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలను నిర్మూలిద్దాం, ఉత్తమ సమాజాన్ని నిర్మిద్దాం అనే కార్యక్రమంలో భాగంగా కావలి పట్టణంలోని శ్రీ సాయి విద్యా నికేతన్, ఐఎఎస్ పాఠశాలలోని 40 మంది విద్యార్థులకు మంగళవారం మనిషి జీవితంపై మత్తు పదార్థాల ప్రభావం అనేఅంశంపై వ్యాసరచన పోటీలునిర్వహించారు.ఈ కార్య క్రమంలో జమాయితే ఇస్లామి హింద్ కావలి బాధ్యులుమహబూబ్‌బాషా,సభ్యులు పాల్గొన్నారు.

## కావలిలో 15న సబ్ జూనియర్ బాలబాలికల కబడీ జట్టు ఎంపికలు

**కావలి రూరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** ఉమ్మడి నెల్లూరు జిల్లా సబ్ జూనియర్ బాలుర, బాలికల కబడీ జట్టు ఎంపికలు ఈ నెల 15వ తేది సాయంత్రం 3 గంటలకు కావలి పట్టణంలోని మినీ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు నెల్లూరు జిల్లా కబడీ అసోసియేషన్ ఛైర్మన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్, అధ్యక్షులు గద్దె వెంకటేశ్వర్లు, కార్యదర్శి వాయిల శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి రామిశెట్టి కృష్ణమూర్తులు తెలిపారు. ఈ ఎంపికకు హాజరయ్యే వారు 2008 మార్చి 19వ తేది తర్వాత జన్మించి వుండాలని తెలిపారు.బాలురు, బాలికలు 55 కేజిల లోపు బరువు కలిగి వుండాలని తెలిపారు. ఎంపికకు వచ్చే వారు తమ వెంట ఒరిజినల్ ఆధార్‌కార్డు తీసుకురావాలని కోరారు. ఎంపికైన జట్టు ఫిబ్రవరి 21వ తేది నుండి 23వ తేది వరకు గుంటూరులో జరిగే రాష్ట్ర స్థాయిలో జరిగే కబడీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. వివరాలకు 9440503548,9298950860 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## 50 కుటుంబాల వారు వైసిపిలో చేరిక



**కావలి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** కావలి పట్టణం 16వ వార్డుకు చెందిన 50 కుటుంబాల వారు వైసిపిలో చేరడం ఎంతో ఆనందంగా వుందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో ఆయన సమక్షంలో వారందరూ వైసిపిలో చేరారు. వారందరికి కండువలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జగనన్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై తన మీద వున్న అభిమానంతో వైసిపిలో చేరారన్నారు. రానున్న ఎన్నికలలో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం బోర్డు మెంబర్ కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, మనోహర్‌రెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, కనపర్తి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రథసప్తమికి ఎమ్మెల్యేని ఆహ్వానించిన బృందావనం వాసులు



**కావలి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** కావలి బృందావనం హౌసింగ్ కాలనీ ఆవరణలో వేంచేసి వున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న రథసప్తమి వేడుకలలో పాల్గొనాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి బృందావనం హౌసింగ్ కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరాం మాల్యాద్రి ఆహ్వానపత్రిక అందజేశారు. మంగళవారం ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి ఆయనను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, అమరా నాగేశ్వరరావు, తటవర్తి నరసింహులు, బొగ్గవరపు వెంకట సత్యనారాయణ, కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యల్ని పరిష్కరించాలి



**కావలి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** సమ్మె కాలం నాటి హామీలు వెంటనే అమలు చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్ర మం నిర్వహించారు. మున్సిపల్ డిఇకి వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎఐటి యుసి జిల్లా ప్రధాన కార్యదర్శి గుంజి కిషోర్ మాట్లాడారు. సమ్మె కాలం నాటి హామీలు అమలుపర్చాల న్నారు. సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె బాట పట్టాల్సి వస్తుందని హెచ్చరికలు చేశారు. జిల్లా గౌరవాధ్యక్షులు మల్లి అంకయ్య, పట్టణ అధ్యక్షులు ఎండ్లూరి ఆదినారాయణ, ఉపాధ్యక్షులు మువ్వా రాజేష్, పట్టణ కార్యదర్శి తన్నీరు వెంకటేష్,ఉపకార్యదర్శి ఏసుపోగు ప్రభావతి, ఆర్.వెంకటేశ్వర్లు, బి.రాజేష్, ఎండ్లూరి రవి, గుంజి అంకయ్య, తన్నీరు రమాదేవి, తన్నీరు పద్మ, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో మంగళవారం మాగమాసం చవితి పర్వదినం సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రాత:కాలమునే అభిషేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో చేపట్టారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు నందకుమార్ స్వామి, సుబ్బయ్య స్వామి, జయప్రకాష్ స్వామి, భక్తులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**ఉలవపాడు,ఫిబ్రవరి13,ప్రభాతవార్త** ఉలవపాడు మండలం చాకిచర్ల గ్రామ వాస్తవ్యులు సుదర్శి వెంకటేశ్వర్లు లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చికిత్సకు సంబం ధించి రూ,10,00,000/-(పది లక్షల ౹)ను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వా రా ఉమ్మడి ప్రకాశంజిల్లా శాసన మం డలి సభ్యులు తూమాటి మాధవరావు సిఫార్స్ చేసి మంజూరు చేయించారు. లబ్ధిదారుడు చికిత్స నిమిత్తం ప్రస్తుతం తిరుపతిలో ఉన్నందున,మంగళవారం ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు తరుపున వారి మాజీ పిఎ,లబ్ధిదారుని బంధువైన సుదర్శి విజయ్‌భాస్కర్ సదరు చెక్కును తిరుపతిలో అందజేయడంమైంది.ఈ విషయమై లబ్ధిదారులు ఎమ్మెల్సీ తూమాటి మాధవరావుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రేషన్ పంపిణీ పారదర్శకంగా సాగాలి



**కోవూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఎండీయూ వాహనాల ద్వారా చేపడుతున్న రేషన్ పంపిణీ పారదర్శకంగా జరగాలని డిప్యూటీ తహసీల్దార్ ఇలి యాజ్ తెలిపారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలో జరుగుతున్న రేషన్ పంపిణీని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి వేళలు సక్రమంగా పాటించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సరుకులను సకాలంలో కార్డుదారులకు అందించేలా తగు చర్యలుతీసుకోవాలన్నారు. గ్రామ రెవెన్యూ అధికారి రమేష్, తదితరులు ఉన్నారు.

## గ్రూప్-2 పరీక్షా కేంద్రాల పరిశీలన



**కోవూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 20వ తేది నిర్వహించనున్న గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించిన కేంద్రాలను ఎంపీడీవో రామాంజనేయులు నిశితంగా పరిశీలించారు. ఈ పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్న 1 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని, దీనికి సంబంధించిన ఏర్పాట్లపై ఆయన సంబంధిత ప్రధానోపాధ్యాయులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ నాగూర్‌వలి, తదితరులు ఉన్నారు.

## అట్టహాసంగా ప్రతిఅడుగు ప్రజలకోసం వంద రోజుల సంబరాలు

## కోవూరు నియోజకవర్గంలో టిడిపి విజయకేతనం ఎగురవేస్తాం





**బుచ్చి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ప్రతి అడుగు ప్రజలకోసం కార్యక్రమం వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెంలో పెద్దఎత్తున మోటార్ బైకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతు ప్రతి అడుగు ప్రజలకోసం కార్యక్రమం ద్వారా ప్రజల కష్ట సుఖాలు తెలుసుకున్నానని అన్నారు. నియోజకవర్గంలో 65825 గడపలకు వెళ్ళి ప్రజల్ని పలకరించడం జరిగిందని చెప్పారు.ప్రజలు వైసిపి పాలనపైనపై విసిపోయి వున్నారని ఆయన విమర్శించారు. మరో రెండు నెలలో జరగనున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవుతున్నారని ఆయన పేర్కొన్నారు.నిన్న,మొన్నటి వరకు వైసిపి నాయకులు 175కి 175 స్దానాలు మావే అని చెప్పిన నాయకులు ఇప్పుడు 115 స్దానాలు వస్తాయని, అధికారంలోకి వస్తామని డీలాపడిపోయారని ఆయన ఎద్దేవ చేశారు. ఎక్కడికి వెళ్లిన ప్రజలు తెలుగుదేశం పార్టీనాయకుల్ని ఆదరిస్తున్నారని చెప్పారు. వైసిపి హయాంలో గ్రావిల్ మాఫీయా,లిక్కర్ మాఫీయా, ఇసుక మాఫీయా ఇలా మాఫీయాల పేరుతో ప్రజల్ని దోచుకున్నారని విమర్శించారు. వైసిపి పాలన సర్వం నియంతృత్వ పోకడలని ఆయన విమర్శించారు. కోవూరు నియోజకవర్గాన్ని మా తండ్రి పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్ని విధాలా అభివృద్ది చేశారని నియోజకవర్గంలో సిమెంట్‌రోడ్లు పూర్తి స్దాయిలో వేయించింది తెలుగుదేశం పార్టీ హయాంలోనే అని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబునాయుడు ఆశీస్సులతో మాతండ్రి అడుగుజాడలలో నడిచి కోవూరు నియోజకవర్గంలో విజయబావుటా ఎగుర వేస్తామని అన్నారు. కోవూరు నియోజకవర్గంలో టిడిపి అభ్యర్దిగా గెలిచి చంద్రబాబునాయుడుకి గిఫ్ట్‌గా ఇస్తామని అన్నారు.ఈ సందర్భంగా పెద్దఎత్తున కేకును కట్ చేసి నాయకులు,అభిమానులు, దినేష్‌రెడ్డికి తినిపించారు.పెద్దఎత్తున బాణా సంచిని కాల్చారు. ఈకార్యక్రమంలో అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, కోవూరు మండల పార్టీ అద్యక్షులు మాల్లారెడ్డి, ఇందుకూరుపేట నాయకులు వీరేంద్రచౌది,కొడవలూరు పార్టీ అద్యక్షులు అమరేంద్రరెడ్డి, విడవలూరు మండల పార్టీ అద్యక్షులు శ్రీనివాసులు , చక్కా మదన్ జిల్లా రైతు విభాగం అద్యక్షులు నెల్లూరు ప్రభాకర్డ్డి,మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, జిల్లా బిసి నాయకుడు బత్తల హరికృష్ణా, వింజం రామానాయుడు, తాళ్ళ నరసింహస్వామి, జూగుంట పురుషోత్తమ్, బండ్ల కొండయ్యా, కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్,కోవూరు నియోజకవర్గం క్రిష్టయన్ సెల్ నాయకులు ఉసురుపాటి ప్రసాద్,వల్లూరు శ్రీనివాసులు,దశరద్‌కుమార్,వింజం మహేష్‌నాయుడు,సాయి, మైనార్టీనాయకులు అహ్మాద భాషా,సర్దార్,అక్తర్, షబ్బీర్,కాలేషా,చౌటిరెడ్డి, మాల్యాద్రి, మహేష్, మహిళా నాయకురాలు మంజులమ్మ, పలువురు టిడిపినాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోన్నారు. పెద్దఎత్తున బాణా సంచా కాల్చారు.

## ఘనంగా భారత జాతీయ మహిళా దినోత్సవం



**బుచ్చి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** భారత జాతీయ దినోత్సవం సందర్భంగా నారాయణపురం (దక్షణమిట్ట) పాఠశాలలో డాక్టర్ చీదరాల చెన్నయ్య ఆద్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొల్లి పద్మని శాలువాలు కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతు సరోజిని నాయుడు,అఘోరనాద్ చోటోపాధ్యాయ,వసుధ సుందరి దంపతులకు 1879 ఫిబ్రవరి 13న హైదరాబాద్‌లో జన్మించారు. ఈవిడ 1905లో రచించిన “ గోల్డ్‌త్రెషోల్డ్ “ ద్వారా ప్రపంచ ప్రఖ్యాతి పొంది జాతీయ స్దాయిలో మహిళలకోసం ఎనలేని సేవలు చేసి “భారతకోకిల“గా ప్రశంసలు పొందారని తెలిపారు. 1949 తుదిశ్వాస విడిచారని అన్నారు.ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో టీచర్ తుమ్మల కల్పన, గ్రామ యువత టి ,నాగమణి, తదితరులు పాల్గోన్నారు.

## జెఇఇ మెయిన్స్‌లో సత్తా చాటిన విశ్వసాయి విద్యార్థులు

**నెల్లూరు,ఫిబ్రవరి13 ప్రభాతవార్త-విద్య** మంగళవారం విడుదలైన జాతీయస్థాయి జెఇఇ మెయిన్స్ 2024 ఫలితాల్లో నగరంలోని స్థానిక విశ్వసాయి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచి సత్తా చాటారు. ఎం.దివ్య శ్రీ 97.82, సిహెచ్.యశ్వంత్ 97.52 పర్సంటైల్స్ సాధించారు. ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటుచేవారు. విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతు తమ విద్యార్థులు జాతీయస్థాయి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనపరచటం సంతోషదాయకమన్నారు. 90కంటే ఎక్కువ పర్సంటైల్స్‌ను 14మంది, 80కంటే ఎక్కువ పర్సంటైల్స్‌ను 47మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ప్రస్తుతం ఉత్తమప్రతిభ కనపరిచిన వారు ఏప్రిల్‌లో జరిగే ద్వితీయ శ్రేణి ప్రరీక్షల్లోకూడా విజయం సాధించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్వర్లు మొరాయించడంతో రేషన్ సరుకుల పంపిణీకి అంతరాయం

**బిట్రగుంట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** బోగోలు మండలంలో సోమవారం మధ్యాహ్నం నుండి ఈపాస్ మిషన్ల సర్వర్లు మొరాయించడంతో రేషన్ పంపిణీ ఇంటింటి డెలివరీకి తీవ్ర అంతరాయం కల్గింది. గంటల తరబడి యండియు వాహనాల వద్ద లబ్దిదారులు తమ పనులు మానుకుని వేచివున్నా సర్వర్లు అందుబాటులోకి రాకపోవడంతో నిరాశతో వెనుతిరిగారు. నిత్యావసర వస్తువుల పంపిణీకి కేవలం ఐదు రోజులు మాత్రమే వుండటంతో సర్వర్లు మొరాయించడం వల్ల లబ్ధిదారులు హైరానాకు గురవుతున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి సర్వర్లు పనిచేసేలా చూడాల్సిన అవసరం ఎంతైనా వుంది.

**డాక్యుమెంటు పోయినది**

16.11.2008 తేదిన Khaimuk తుఫాను కారణంగా కావలి మండలం. ముసునూరు నందు నా ప్లాటు వద్దకు పోవుచుండగా 30.11.1984 తేదిన వ్రాయబడి కావలి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో 28.01.1985 దిన నెం.85/1985గా నా పేర రిజిస్టరు కాబడిన ఒరిజినల్ విక్రయ పత్రము పోయినది. దొరికినవారు తెలియజేయగలరు.
Gundemadugula Judson Satyanandam
Cell: 9440568095 & 9912761192

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము దేవదాయ ధర్మదాయ శాఖ, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా.
**టెండర్ ప్రకటన**
**శ్రీ గృహమల్లేశ్వర మరియు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానము, నల్లగొండ్ల గ్రామము, వింజమూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.**
శ్రీ గృహమల్లేశ్వర మరియు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము ప్రాంగణము నందు (తిరుమల తిరుపతి దేవస్థానములు) వారి నిధులతో నూతనముగా ధ్యాన మందిరం మరియు కళ్యాణ కట్ట నిర్మాణములు చేయుట కొరకు ఈ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు పిలిచివున్నారు. అంచనా విలువ రూ.36,00,000/-. ఆసక్తి కలిగిన వారు క్రింది వెబ్‌సైటు నందు టెండర్ వివరముల కొరకు చూడవచ్చును. వెబ్‌సైటు అడ్రసు : https://tender. apeprocurement. gov.in// అను వెబ్‌సైటు నందు టెండర్ వివరములు చూడవచ్చును. ఇట్లు : కార్యనిర్వహణాధికారి

## సచివాలయాలను తనిఖీ చేసిన తహసిల్దార్



**అనుమసముద్రంపేట,ఫిబ్రవరి13,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఏఎస్‌పేట బిట్-1,2 సచివాలయాలను తహసిల్దార్ కె.రవికుమార్ మంగళవారం తనిఖీ చేశారు. సచివాలయాల్లోని రికార్డులను పరిశీలించిన తహసిల్దార్ అన్‌లైన్ డేటాను పరిశీలించారు. అలాగే సిబ్బంది పనితీరు హాజరుపట్టిక తది త రాలపై ఆయన ఆరా తీశారు. ఆయుష్మాన్‌భారత్ ఆరోగ్యశ్రీ కా ర్డుల పంపిణీ జగనన్న ఇళ్ళ స్థలాల రిజిస్ట్రేషన్ వివరాలను సిబ్బందితో తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందికి తగు సలహాలు , సూ చనలు చేశారు. ఈ సం ద ర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ సకాలంలో కార్యాలయాలకు హా జరై ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అం దేలా కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ జి.వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి యస్దానిబాష, విఆర్ఒ సాయి , పంచాయతీ కార్యదర్శి 2 వినాయక్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఈకెవైసి త్వరితగతిన పూర్తి చేయండి



**అల్లూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** రబీ సీజన్‌లో రైతులకు ఈకెవైసి త్వరితగతిన పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ ఎడిఇ నాగరాజు తెలిపారు. మం గళవారం అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని సింగపేట, అల్లూరులోని రైతు భరోసా కేంద్రంలో రైతులతో, అధికారులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎడిఇ నాగరాజు మాట్లాడుతూ రబీ సీజన్‌లో రైతులందరూ ఈకెవైసి తప్పని సరిగా నమోదు చేసుకోవాలని కోరారు. నమోదు చేసుకున్న రైతులందరికి వ్యవసాయ రుణాలు, పంట బీమా, పంట కొనుగోలు, పియం కిసాన్ వంటి పథకాలకు అర్హులవుతారని తెలిపారు. ఫిబ్రవరి 15వ తేది లోగా మండలంలోని రైతులందరికి ఈకెవైసి నమోదు పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో అల్లూరు మండల వ్యవసాయ శాఖ ఇన్‌చార్జ్ విజయభాస్కర్, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం




**మనుబోలు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త** మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం ఎంపీపీ గుం డాల వజ్రమ్మ అధ్యక్షతన సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ ప్రసాద్ ప్రజాప్రతి నిధులను, వివిధ శాఖల అధికారులను సమస్యల గురించి మాట్లాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ముందుగా ఎంపీపీ గుండాల వజ్రమ్మ మాట్లాడుతూ సభను ప్రారంభించారు. హౌసింగ్ ఏఈ రవికుమార్ మాట్లాడుతూ మండ లంలో జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాల ఫ్రోగ్రెస్ గురించి వివరించారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు పండు గలకు ముందే జమ అయ్యాయని తెలిపారు. ఏపీ ట్రాన్స్‌కో ఏఈ నాగార్జున మాట్లాడుతూ లోఓల్టేజి సమ స్యను పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే పిడూరులో వీధి దీపాలను వెలిగించేందుకు హెల్పర్‌ను పంపించి పరిశీలిస్తామన్నారు. వ్యవసాయాధికారి జహీర్ మాట్లాడుతూ మండలంలో రైతు భరోసా అందరికి జమ అయిందని తెలిపారు. అలాగే కొత్తగా రైతు భరోసా రాని వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మండ లంలో ప్రతి రైతు ఈ క్రాప్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రాప్ చేసుకుంటే పంటలు దెబ్బతిన్నప్పుడు భీమా వర్తిస్తుందని, దీనిపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మండలంలో 13వేల మంది రైతులు ఇప్పటికే ఈ క్రాప్ చేసుకున్నారని వివరించారు. మహాత్మాగాంధీజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ రాజమ్మ మాట్లాడుతూ మండలంలో అనేక మందికి జాబ్ కార్డులు ఇచ్చామని, కొత్తగా దరఖాస్తులు చేసుకునే వాళ్ళు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ తీసుకురావాలని తెలిపారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రవణమ్మ, ఐసీడీఎస్ ఫ్రోగ్రెస్‌ను వివరించారు. వైఎస్సార్ క్రాంతి పథకం ఏపీఎం వనజాక్షి మాట్లాడారు. కోఆప్షన్ సభ్యులు ఎస్‌కే నాగూర్ మాట్లాడుతూ ముద్దుమూడిలో స్కూల్ వద్ద బోరు చెడిపోయిన ఎవరు పట్టించుకోవడం లేదని సభ దృష్టికి తెచ్చారు. వెంటనే బోర్ మెకానిక్ పోతుగుంట మల్లిఖార్జున్ మాట్లాడుతూ దానిని రిపేర్ చేశామని, మళ్ళీ చెడగొట్టారని తెలిపారు. మరలా వెళ్లి బోర్‌ను రిపేర్ చేస్తామని సభకు హామీ ఇచ్చారు. గూడూరు ఆర్టీసీ డిపో ఏడీసీ వై.రాగరాజు మాట్లాడుతూ బస్సుల రాకపోకల గురించి తమ దృష్టికి తేవాలని సమావేశంలో ప్రజాప్రతినిధల దృష్టికి తెచ్చారు. వెంటనే ప్రజాప్రతినిధులు కల్పించుకుని బైపాస్‌లో వైఎస్సార్ బొమ్మ వద్ద ఎల్ఎస్ఎస్ బస్సులు ఆపాలని డిమాండ్ చేశారు. చాలా బస్సులు పోలీసు స్టేషన్ వద్ద ఆపుతూ ప్రయాణికులను తీవ్ర ఇక్కట్ల పాలు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఇంతకముందు ఉన్న బస్ స్టాఫ్‌లను మార్చేసి ప్రయాణికులను అష్టకష్టాలు పాలు చేస్తున్నారని చాలా సార్లు ఈ సమస్యను చెప్పినా ఎవరు స్పందించలేదని ధ్వజమెత్తారు. ఇక్కడ బస్సులు ఆపుతున్నందు వలన ఆర్టీసీ ఉద్యోగులతో గొడవలకు దిగుతున్నారని, పాత బస్‌స్టాఫ్‌లను కొనసాగించాలని కోరారు. అందుకు స్పందించిన నాగరాజ మాట్లాడుతూ ఈ సమస్యను డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి బైపాస్‌లో పాత బస్‌స్టాఫ్‌ల వద్ద ఆగేటట్లు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కొత్తగా వచ్చిన తహశీల్దార్ చిరంజీవి మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు త్వరలో జరగనున్నాయని, ఎన్నికల బూత్‌లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశామని చెప్పారు. చివరగా వైస్ ఎంపీపీ టి.వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ మండల మీట్‌లకు కేవలం ఇద్దరు సర్పంచ్‌లు మాత్రమే వచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో సమస్యలు లేవా, ఎందుకు మండల మీట్‌కు వచ్చి చెప్పుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సారి మండల మీట్‌కు తప్పనిసరిగా రావాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ గుండాల చందన, సర్పంచ్‌లు తిక్కవరపు వెంకటేశ్వరరెడ్డి, కే.సునీల్, ఎంపీటీసీలు దువ్వూరు రాజేశ్వరి, ఉన్నం లక్ష్మీనారాయణ, రాగయ్య, గుండాల సీత, డాక్టర్ ఎస్‌కే మోసిన సుల్తాన, ఇరిగేషన్ ఏఈ వేమారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ఆత్మకూరు వెంకటరమణయ్య, రాజేశ్వరి, కృష్ణవేణి, అనిత, సోని, విమల, పవన్, సీనియర్ అసిస్టెంట్ అరుణ్‌కుమార్, సీహెచ్ఓ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## విజయీభవ కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్



**ఆత్మకూరు,ఫిబ్రవరి13,ప్రభాతవార్త :** ఆత్మకూరు శాసనసభ్యులు విక్రమ్‌రెడ్డి తన నియోజకవర్గంలో ప్రభుత్వం నిధులతో నిర్మించిన అభివృద్ధి పనులను విజయీభవ పేరిట నిర్వహిస్తున్న ప్రారంభ కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 16వ తేదీన ఆత్మకూరు మున్సిపాల్టీలోని 23వ వార్డులో ప్రారంభించేందుకు ఏర్పాటు చేయనున్న కార్యక్రమాలను ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ షేక్ ఫజులుల్లా స్థానిక వార్డు కౌన్సిలర్ కామాక్షయ్య నాయుడుతో కలిసి పరిశీలించారు. వార్డు పరిధిలో ప్రభుత్వం నిధులతో నిర్మించి 16వ తేదీ సాయంత్రం ప్రారంభించేందుకు సిద్ధం అయిన రోడ్లను , సైడు కాలువలను పరిశీలించారు. 16న జరిగే విజయీభవ కార్యక్రమం వార్డులో ఏ ప్రాంతం నుండి ప్రారంభించాలి ఎక్కడ మీటింగ్ ఏర్పాటు చేయాలనే విషయాన్ని వీరు చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులకు ఈనెల 16న స్థానిక శాసనసభుర్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి చే ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. 23వ వార్డులో సుమారు 21లక్షలతో సిమెంటు రోడ్లు, సైడు కాలువలు ఇతర పనులు చేపట్టి వాటిని ప్రారంభించేందుకు సిద్ధం చేశామన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఎఇ ప్రసాద్, ఆర్ఐ ఖాసింలు పాల్గొన్నారు.

## హసంతి శ్యామలాగా అమ్మవారు



**వింజమూరు ,ఫిబ్రవరి13,ప్రభాతవార్త :** వింజమూరులోని అయ్యప్పస్వామి ఆలయంలో రాజశ్యామలా దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారు హసంతి శ్యామలాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయాన్నే అమ్మవారికి అభిషేకం, హోమాలు, సహస్ర నామార్చనలు , ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవీ నవరాత్రులను పురస్కరించుకొని అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు సాయి స్వామి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తాం



**కోవూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రతిపక్ష పార్టీల వారు వైసీపీలో చేరేందుకు అధిక సంఖ్యలో వస్తున్నారని, అటువంటి వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని పీవీఆర్ కళ్యాణ మండపంలో మంగళవారం జరిగిన ఆత్మీయ సమావేశంలో పడుగుపాడు పంచాయతీ నేతాజీ నగర్‌కు చెందిన 60 కుటుంబాల వారు డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, జలజీవన్ మిషన్ మిషన్ చైర్మన్ గోపిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. వీరందరికీ పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. రానున్నది వైసీపీ ప్రభుత్వమేనని ఇందులో ఎటువంటి డోకా లేదని, ఈ సందర్భంగా ప్రసన్నకుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు శ్రీలత,, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్ సింగ్, పడుగుపాడు సొసైటీ అధ్యక్షుడు మల్లికార్జున్‌రెడ్డి, యువనేత నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి,తదితరులు ఉన్నారు.

## ఇన్‌స్పైర్‌మనక్ విజేతలకు బహుమతుల ప్రధానం



**నెల్లూరు,ఫిబ్రవరి13 ప్రభాతవార్త-విద్య** మంగళవారం నగరంలోని స్థానిక దర్గామిట్ట జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి ఇన్‌స్పైర్‌మనాక్ 2022-23 ప్రదర్శ కార్యక్రమంలో విజేతలైన వారికి సాయంత్రం బహుమతుల ప్రధానోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు పాల్గొని మాట్లాడారు. జిల్లాలోన్ని నలుమూలల్లోని పాఠశాలల నుండి 154 నమూనాలను ఈ జిల్లాస్థాయి ప్రదర్శనలో ప్రదర్శించటం జరిగిందన్నారు. వీటిలో ఉత్తమంగా నిలిచిన 16 నమూనాలను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయటం జరిగిందని పేర్కొన్నారు.జిల్లా స్థాయి ప్రదర్శనను విజయవంతంగా నిర్వహించేందుకు కృషిచేసిన అందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు మరిన్ని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం విజేతలైన వారికి సర్టిపికేట్స్‌ను పంపిణీ చేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓలు లక్ష్మీప్రసన్న, రఘురాం, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు, సీనియర్ సైన్స్ అధ్యాపకులు ఫణి , తదితరులు పాల్గొన్నారు.

## జెఇఇ మెయిన్స్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



**నెల్లూరు,ఫిబ్రవరి13 ప్రభాతవార్త-విద్య** మంగళవారం విడుదలైన జెఇఇ మెయిన్స్ 2024 ఫలితాల్లో నగరంలోని స్థానిక శ్రీచైతన్య కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీచైతన్య కళాశాలల ఎజిఎం జి.శ్రీరాం విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ విద్యార్థులు డి.ధనుశ్రీ97.08శాతం, కె.కేఖన 96.55, బి.భానుతేజ96.20, డి.యజ్ఞశ్రీ 95.48, షేక్.తన్వీర్ సిద్దిక్ 94.08, బి.భవాని 94.08 పర్సంటైల్స్ సాధించి విజయకేతనం ఎగురవేటం గర్వకారణమన్నారు. 90కిపైగా పర్సంటైల్స్‌ను 22మంది, 85కుపైగా పర్సంటైల్స్‌ను 31మంది, 80కి పైగా పర్సంటైల్స్‌ను 42 మంది సాధించటం జరిగిందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించేందుకు కృషిచేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో కృష్ణచైతన్య విద్యార్థుల విజయం



**నెల్లూరు,ఫిబ్రవరి13 ప్రభాతవార్త-విద్య** మంగళవారం ఎన్‌టిఏ విడుదల చేసిన ఐఐటి,జెఇఇ మెయిన్స్-2024 ఫలితాల్లో నగరంలోని స్థానిక కష్ణచైతన్య కళాశాల ఐన్‌స్టీన్ క్యాంపస్ విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించి విజయ ధుంధుబి మోగించారు. జే.హర్షవర్ధన్ 99.82 పర్సంటైల్స్ సాధించి ప్రథమస్థానాన్ని కైవశం చేసుకున్నారు. జి.ప్రసాత్‌నాయుడు 99.42, కె.సూర్యప్రకాష్ 97.41, కె.విక్రమ్ 97.27,ఏ.దివ్యశ్రీ 97.18 పర్సంటైల్స్ సాధించారు. అలాగే కె.జ్యోతిర్మయి97.06, సాధించి సత్తా చాటారు.ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాసంస్థల డైరెక్టర్స్ ఆర్‌వి.కృష్ణారెడ్డి, పి.రాణాప్రమోద్‌రెడ్డిలు మాట్లాడుతు ఒకే క్యాంపస్ నుండి జాతీయస్థాయిలో 95 శాతం పర్సంటైల్స్‌కంటే అధిక మార్కులను 11మంది విద్యార్థులు, 90కంటే ఎక్కువ పర్సంటైల్స్‌ను 21మంది విద్యార్థులు సాదించటం జరిగిందన్నారు. కేవలం నెల్లూరుకే పరిమితమైన తమ విద్యాసంస్థల్లో జాతీయస్థాయిలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ సాధించటం సంతోషదాయకమన్నారు. పటిష్టమైన విద్యాప్రనాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యాభోదన, వారాంతపు పరీక్షలు ఇలా అన్నీ తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందకు దోహదపడ్డాయన్నరు. 2024-2025 విద్యాసంవత్సరం నుండి ఎలైట్ ప్రోగ్రామ్‌ను నూతనంగా ప్రారంబించటం జరుగుతుందన్నారు. దీని ద్వారా రానున్న రోజుల్లో జాతీయస్థాయిలో మెదటి 100 ర్యాంకులు కైవశం చేసుకోవటమేలక్ష్యంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో డీన్ శిరీష్‌బాబు, అకడమిక్ డీన్ రాంగోపాల్‌రెడ్డి, అడ్మిన్ డీన్ రమేష్, ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## అపోలోకు బెస్ట్ స్పెషాలిటీ అవార్డు




**నెల్లూరు ఫిబ్రవరి 13, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని అపోలో ఆసుపత్రికి బెస్ట్ స్పెషాలిటీ హాస్పిటల్ అనే అరుదైన జాతీయస్థాయి అవార్డు రావడం ఎంతో సంతోషకరమని అపోలో ఆసుపత్రి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్‌సతీష్, ఆ సెంటర్ యూనిట్ హెడ్ బాలరాజులు తెలిపారు. మంగళవారం ఈ మేరకు చిల్డ్రన్స్ పార్కు సమీపంలో ఉన్న ఆ ఆసుపత్రిలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ్‌సతీష్, ఆ ఆసుపత్రి సెంటర్ హెడ్ బాలరాజులు మాట్లాడుతూ జాతీయస్థాయి బెస్ట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అవార్డు రావడం ఆంధ్రాకు ఇదే తొలిసారన్నారు. ఇప్పటివరకు ఏ ఆసుపత్రికి ఇలాంటి అవార్డు రాలేదన్నారు. ఈ అవార్డును ముంబైలో జరిగిన సభలో మెడికల్ అలర్ట్స్ సంస్థ అందచేసిందన్నారు. దేశ వైద్యరంగంలో అత్యుత్తమ సేవలకు అందించే ఆసుపత్రులను గుర్తించి త్రిఏడాది ఇలాంటి అవార్డులను ఎంఎఎస్ ఇవ్వజరుగుతుందన్నారు. అందులో భాగంగా న్యూఇండియా అస్యూరెన్స్ హెల్త్ ఇన్స్యురెన్స్ సంస్థ స్పాన్సర్‌తో ఆంధ్రాలో ఈ ఏడాది తమ ఆసుపత్రికి అందచేయడం తమకు ఎంతో గొప్పవిషయమన్నారు. మెట్రో నగరాలకు ధీటుగా అపోలో హాస్పిటల్‌ల్లో అత్యుత్తమైన వైద్యపరికరాలు అన్ని రకాల స్పెషాలిటీ సేవలను అతితక్కువ ఖర్చుతోనే అందిస్తున్న కారణంగా తమకు ఈగుర్తింపు వచ్చింద న్నారు. ఎన్నో క్లిష్టమైన శస్త్రచికిత్సలను విజయవంతంగా చేస్తున్న డాక్టర్ల సహకారంతో ఈ అవార్డు వచ్చిం దని వారు వివరించారు.

## నన్ను గెలిపించండి



**నెల్లూరు ఫిబ్రవరి 13, ప్రభాతవార్త-వైద్యం** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రూరల్ నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్నాని, సైకిల్ గుర్తుపై మీఓటు వేసి నన్ను ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలని తెలుగుదేశం పార్టీ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కోరాడు. ఒక్కడే ఒంటరిగా లక్షమందితో మాటామంతి కార్యక్రమంలో భాగంగా, 32వరోజు మంగళవారం నగరంలోని వందన ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఆత్మీయ సమావేశానికి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అక్కడవారందరినీ పేరుపేరునా పలకరించాడు.

## ప్రతి ఇంటికి వెళ్లి 'ఒటు వేయమని అడిగే ధైర్యం' జగన్మోహన్‌రెడ్డి ఇచ్చారు




**కొడవలూరు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:** ప్రతి ఇంటికి వెళ్లి 'ఒటు వేయమని అడిగే ధైర్యం' ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వైసీపీ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఇచ్చారు అని మాజీ మంత్రి, కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి వెల్లడించారు. కోవూరు నియోజకవర్గంలోని మండలాల వారిగా నిర్వహిస్తున్న విస్తృత స్థాయి సమావేశంను మంగళవారం కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెంలోని శేషారెడ్డి గొడౌన్స్ నందు కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అధ్యక్షతనాన డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు మండల నాయకులతో, స్థానిక ప్రజాప్రతినిధులతో మరియు కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల యుద్ధం కానునది కాబ్బట్టి ప్రతి నాయకులు, కార్యకర్తలు సిద్దంగా ఉండాలని సూచించారు. గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు గురించి వివరించామన్నారు. కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు వేశారని పేర్కొన్నారు. అందుకే ధైర్యంగా మనం ప్రతి ఇంటికి వెళ్లే ధైర్యం ముఖ్యమంత్రి కల్పించారని తెలిపారు. కొన్ని ఎన్నికల సర్వే ఎజన్సీలు తప్పుగా సర్వే చేశారని, వాటిని పట్టించుకోవద్దు అని అన్నారు. రాష్ట్రంలో మొత్తంగా నా అంచానా ప్రకారం వైసీపికి 132 సీట్లు వచే అవకాశం ఉందని తెలిపారు. గ్రామలలో చిన్న చిన్న విభేదాలను పరిశీలించాలని గ్రామ నాయకులను సూచించారు.డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, ఎపిపి గాలిజ్యోతి, మండల కన్వీనర్ గంధం వెంకట శేషయ్య, జెడ్పీటీసి సరోజమ్మ, ఎంపీటీసీలు, సర్పచులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జెఇఇ మెయిన్స్‌లో నారాయణవిద్యార్థుల విజయకేతనం




నెల్లూరు,ఫిబ్రవరి13 ప్రభాతవార్త-విద్య ఎన్‌టిఏ మంగళవారం విడుదల చేసిన జెఇఇ మెయిన్స్ 2024 ఫలితాల్లో నగరంలోని స్థానిక నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు నూటికి 100శాతం పర్సంటైల్స్ సాధించి జాతీయస్థాయిలో ప్రథమస్థానాన్ని కైవశం చేసుకుని సత్తా చాటారు. ఈ సందర్భంగా నగరంలోని స్థానిక మినిబైపాస్‌లోని నారాయణ టెక్నో పాఠశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ షరణి నారాయణ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. జాతీయస్థాయలో విడుదలైన ఫలితాల్లో తమ విద్యార్థులు 8మంది 300కి 300 మార్కులు సాధించటం గర్వకారణమన్నారు. సాయితేజ, షేక్.సూరజ్, ఆర్‌ఎస్.ప్రకాష్, రోహన్‌సాయి, హెచ్.విభిత్, ఎం.అనూప్, అమోగ్‌అగర్వాల్, దినేష్‌రెడ్డి, లు 300కి మూడువందల పర్సంటైల్స్ సాదించటం జరిగిందన్నారు. 11లక్షలమంది విద్యార్థులు దేశం మెత్తం మీద ఈ పరీక్షలు రాయగా అందులో కేవలం 23మంది విద్యార్థులు నూటికి నూరుశాతం సాధించారని, అందులో నారాయణ అకాడమీనుండి 8మంది సత్తా చాటడం జరిగిందన్నారు. ఆరవ తరగతి నుండే తమ విద్యాసంస్థల్లో విద్యార్థులకు ఒలింపియాడ్, ఐఐటి, నీట్, పై శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. ఫైనల్‌గా 11,12 గ్రేడ్స్‌కి వచ్చేసరికి పోటీ పరీక్షలు ఏదైనా తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరుస్తుంటారన్నారు. తమ తండ్రి డాక్టర్ పొంగూరు నారాయణ విద్యార్థుల పౌండేషన్,రిపిటేషన్‌కు ప్రాధాన్యత ఇస్తారని గుర్తుచేశారు. ఇంతటి ఘనవిజయాసలు సాధించేందుకు కృషిచేసిన విద్యార్థులకు అధ్యాపకులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆమే దన్యవాదాలు తెలిపారు. నూతన సంవత్సరంలో ఇంతటి ఘనవిజయాలు సాదించటం శుభపరినామమన్నారు. రానున్నరోజుల్లో మరింతగా విద్యార్థులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆమె పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల జిఎంలు, ఎజిఎంలు, ప్రిన్సిపాల్స్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌రెడ్డి పాలనలో గిరిజనులను ఉద్ధరించిన దాఖలాలు లేవు



**కావలి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో గిరిజనులను ఉద్ధరించిన దాఖలాలు లేవని టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య తీవ్రంగా విమర్శించారు. మంగళవారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డి ఆదేశాలతో కావలి టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ రాష్ట్రం నాలుగున్నరేళ్లుగా దుర్మార్గుల పాలనలో సాగుతోందన్నారు. రానున్న ఎన్నికలలో ప్రతి ఒక్కరు తిరుగుబాటు చేయాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఒక్క అవకాశం ఇవ్వాలని జగన్మోహన్‌రెడ్డి అభ్యర్థనను నమ్మి ప్రజలు ఓటు వేసి మోసపో యారన్నారు. రాష్ట్రంలో వున్న 16 సంక్షేమ పథకాలను రద్దు చేసిన ఘనత జగన్‌రెడ్డికే దక్కిందన్నారు. జాబ్ క్యాలెండర్ లేక నిరుద్యోగులు అర్ధాకలితో అలమటించే పరిస్థితి దాపురించిందన్నారు. తెలుగుదేశం పాలనలోనే అభివృద్ధి జరిగిందన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల్ని అణగదొక్కి దళిత, గిరిజనులకు ద్రోహం చేసిన వ్యక్తి జగన్‌రెడ్డి అన్నారు. దళిత, గిరిజనులను అవమానపర్చి, గుండు గీసి, శవాలుగా మార్చి డోర్ డెలివరీ చేసిన వ్యక్తి జగన్ అన్నారు. ఈ రోజు పెద్ద అంబేద్కర్ విగ్రహం పెడితే చేసిన పాపాలు పోతాయా అని ఆయన ప్రశ్నించారు. దళిత, గిరిజనులు వైసిపికి ఓటు వేసే పరిస్థితులలో లేరన్నారు. దళిత, గిరిజనులు తమ మనసాక్షిని ప్రశ్నించుకోవాలన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దెదింపాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల్ని పక్కదోవ పట్టించి నవరత్నాల పేరుతో పంచడం ఎంతవరకు సమంజసమన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన హక్కుల కోసం గిరిజనులు పోరాడుతున్నారన్నారు. ఇసుక అక్రమ వ్యాపారంలో వాటా అడగడం లేదన్నారు. రుషికొండలో రెండు సెంట్ల భూమిని అడగడం లేదన్నారు. గిరిజన హక్కుల్ని కాలరాసిన జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవికి ఎలా అర్హుడని ప్రశ్నించారు. రాష్ట్రంలో 35 లక్షల మంది గిరిజనులు వున్నారన్నారు. గిరిజనుల కడుపు కొట్టి ద్రోహం చేశారన్నారు. రాష్ట్రంలోని గిరిజనులు మొత్తం ఏకమై ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు.ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, టిడిపి నేతలు గుండ్లపల్లి మురళియాదవ్, శివ, అంబటి కిషోర్, రవి,పాల్గొన్నారు.

## దేవస్థాన కమిటీ సమావేశం



**అల్లూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** అల్లూరులోని చెన్నకేశవస్వామి వగైరా దేవస్థానాల కమిటీ సమావేశాన్ని మం గళవారం దేవస్థాన కమిటీ చైర్మన్ మేడా రామకృష్ణారెడ్డి,ఇవో చిట్టిబాబుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా చైర్మన్ రామకృష్ణారెడ్డి మాట్లా డుతూ సిద్దేశ్వరస్వామి ఆలయంలో వచ్చే శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను, అలాగే సిబ్బంది జీతాల పెంపునకు, దాతల సహకారంతో స్వామి వారి ఊరేగింపుకు ఉపయోగించే రథానికి మరమ్మతులు చేసేందుకు నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. ఈ సమావేశంలో దేవస్థాన కమిటీ సభ్యులు మేడా పద్మ, సిద్దా ప్రసాద్, కాసల గోపాలయ్య, తదితర సభ్యులు పాల్గొన్నారు.

## వక్ఫ్ పాలనను సమర్థించిన స్థానికులు



**అనుమసముద్రంపేట ,ఫిబ్రవరి13,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఖాజా రహమతుల్లా నాయబేరసూల్ వారి దర్గా పాలనా వ్యవహారాలను చేపట్టిన రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ భక్తులకు గతంలో కంటే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నారంటూ స్థానిక ముస్లిం యువకులు మంగళవారం దర్గా ఇఒ షేక్ మహ్మద్‌హుసేన్‌ను అభినందిస్తూ వినపత్రం అందజేశారు. ప్రస్తుతం భక్తులకు అందిస్తున్న సేవలతోపాటు మరింత మెరుగైన సేవలను అందించాలని కోరారు. ఈసందర్భంగా ఇఒ మాట్లాడుతూ సమస్యలను రాష్ట్ర వక్ఫ్‌బోర్డు సిఇఓ దృష్టికి తీసుకెళ్ళి మరిన్ని సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామన్నారు. ఇటీవల దర్గాకు సమకూరిన ఆదాయంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సయ్యద్ ఖాజా రహమతుల్లా, సయ్యద్ ఫయాజ్ అలీ, షేక్ రహీం, హబీబ్, ఖాజా రహమతుల్లా, , నాగూర్, మహ్మద్ , అస్గర్ తదితరులు పాల్గొన్నారు.

## జెఇఇ మెయిన్స్‌లో సత్తా చాటిన ఓవెల్ విద్యార్థులు



**నెల్లూరు,ఫిబ్రవరి13 ప్రభాతవార్త-విద్య** ఎన్‌టిఏ మంగళవారం విడుదల చేసిన జాతీయస్థాయి జెఇఇ మెయిన్స్ ఫేస్-1 2024 ఫలితాల్లో నగరంలోని స్థానిక అన్నమయ్య సర్కిల్ వద్ద గల ఓవెల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి విజయకేవతం ఎగురవేశారు. ఎన్‌వి.సంతోష్‌కుమార్ యాదవ్ 99.83, ఎవి.నిఖిత్‌బాబు 99.74,ఆర్.రాకేష్‌కుమార్ 99.46, కె.ఆర్పితా సాజిత్99.43, పి.గీతేశ్వర్ 98.93, పి.అఖిల్ 98.54, సిహెచ్.వీర సాత్విక్ 98.43, ఎస్‌కె.రేహాన్ 98.01 పర్సంటైల్స్‌తో ఉత్తమ ప్రతిభ కనపరిచారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు స్థానిక కళాశాలలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓవెల్ విద్యాసంస్థల చైర్మన్ రంగిశెట్టి వేణు మాట్లాడుతు జాతీయస్థాయిలో నిర్వహించిన జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో తమ విద్యార్థులు నూతన నికార్డులను సృష్టించటం సంతోషదాయకమన్నారు. వీరితో పాటూ 91 పర్సంటైల్స్‌కంటే ఎక్కువగా 18మంది విద్యార్థులు సాధించగా 50మందికి పైగా విద్యార్థులు జెఇఇ అడ్వాన్స్‌కు అర్హత సాధించటం జరిగిందన్నారు. జాతీయస్థాయిలో గుర్తింపు కలిగిన అధ్యాపకులచే అత్యుత్తమ శిక్షణను విద్యార్థులకు అందిస్తున్నామని ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ద వహిస్తున్నామని తెలిపారు. ఇంతటి విజయాలు సాధించేదుకు కృషిచేసిన అందరికి ధన్యవాదాలుతెలిపారు. అనంతరం విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల సిఈఓ రంగిశెట్టి ప్రమీల, జిఎం మహదేవన్, ఇడీ బాలు,డిజిఎం వాహెబ్, ఎజిఎం గంగాధర్, వైస్ ప్రిన్సిపాల్స్ క్రిష్టకుమార్, సుధీర్, రాము, పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

## సయ్యద్ అహ్మద్ కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**కావలి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని కసాయి వీధిలో కావలి ప్రభుత్వ ఖజానా సహాయ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న షేక్ సయ్యద్ అహ్మద్ మృతి చెందడంతో మంగళవారం ఆయన కుటుంబ సభ్యుల్ని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. వారితో కొంతసేపు ముచ్చటించారు. ఎమ్మెల్యే వెంట వైసిపి నేత షేక్ షాహుల్ హమీద్ తదితరులు వున్నారు.